1/10వ వంతు సీట్లు.. ప్రతిపక్ష హోదాకు మెట్లు

పార్లమెంటు సచివాలయం

* ప్రకరణ 98 ప్రకారం పార్లమెంటులో లోక్‌సభ, రాజ్యసభలకు ప్రత్యేక సచివాలయ సిబ్బంది ఉంటారు.
* లోక్‌సభ కార్యదర్శిని లోక్‌సభ సెక్రటరీ జనరల్ అంటారు.
* రాజ్యసభ కార్యదర్శిని రాజ్యసభ సెక్రటరీ జనరల్ అంటారు.

సభా నాయకుడు

* సాధారణంగా ప్రధానమంత్రి లోక్‌సభ సభా నాయకుడిగా వ్యవహరిస్తారు. అయితే ప్రధాన మంత్రికి లోక్‌సభలో సభ్యత్వం లేనప్పుడు, లోక్‌సభలో సభ్యత్వం కలిగిన మంత్రిని సభా నాయకుడిగా నియమిస్తారు.
* అదేవిధంగా రాజ్యసభలో కూడా ఆ సభలో సభ్యత్వం ఉన్న మంత్రి ఒకరు సభా నాయకుడిగా వ్యవహరిస్తారు.

పార్లమెంటు- ప్రతిపక్ష నాయకుడు

* రాజ్యాంగపరంగా అధికారికంగా ప్రతిపక్ష నాయకుడి గురించి రాజ్యాంగంలో ప్రస్తావన లేదు.
* అయితే మొదటి స్పీకర్ జి.వి.మౌలాంకర్ రూపొందించిన నియమావళి ప్రకారం లోక్‌సభలో కనీసం 1/10వ వంతు సభ్యులు కలిగిన, అతిపెద్ద ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకుడు అధికారికంగా ప్రతిపక్ష నాయకుని హోదాను పొందుతారు.
* రాజ్యసభలో కూడా ప్రతిపక్ష పార్టీ నాయకునికి ఇదే రకమైన హోదా కల్పించబడుతుంది. ప్రతిపక్ష నాయకునికి క్యాబినెట్ హోదా ఇవ్వబడుతుంది.

గమనిక: 1969లో అధికారికంగా ప్రతిపక్ష నాయకుడిని గుర్తించారు. 1977లో ప్రతిపక్ష నాయకుల జీతభత్యాల చట్టం ప్రకారం లోక్‌సభ లేదా రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు అనే హోదాకు మొదటిసారి చట్టబద్ధత కల్పించడం జరిగింది.

ప్రత్యేక సమాచారం

* ఈ చట్టం ప్రకారం మొదట గుర్తింపు పొందిన మొదటి ప్రతిపక్ష నేత ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌కు చెందిన వై.వి.చవాన్ (ఆరో లోక్‌సభ) (1977-78). (అనధికారికంగా మొదటి ప్రతిపక్ష నాయకుడు డా.రామ్ సుభాగ్ సింగ్).
* రాజ్యసభలో గుర్తింపు పొందిన మొదటి ప్రతిపక్ష నాయకుడు కమలాపతి త్రిపాఠి (1977-78). అనధికారికంగా శ్యామ్ నందన్ మిశ్ర (1969-71)
* మొదటి లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు లేరు. అలాగే రెండో, మూడవ, ఐదో, ఏడవ, ఎనిమిదవ, 16, 17వ లోక్‌సభలకు కూడా ప్రతిపక్ష నాయకుడు లేకుండానే ముగిశాయి. కారణం నిర్ణీత సంఖ్యలో సభ్యులు లేకపోవడమే.
* లోక్‌సభ నియమావళిలోని సెక్షన్ 12(1) ప్రకారం సంబంధ పార్టీకి 1/10వ వంతు తక్కువ కాకుండా సీట్లు వచ్చినప్పుడే ప్రతిపక్ష హోదా ఇస్తారు.

ప్రతిపక్ష పార్టీ హోదా-సమకాలీన ఆవశ్యకత-సమకాలీన ప్రాముఖ్యత

* బహుళ రాజకీయ పార్టీ వ్యవస్థ ఉన్న భారతదేశంలో పుట్టగొడుగుల్లా పార్టీలు పుట్టుకురావడం తరువాత చీలిపోవడం, అవి అవకాశవాద, అధికారపూరిత రాజకీయాలకు పాల్పడటం వల్ల రాజకీయ అనిశ్చితికి, అవినీతికి దారి తీస్తుంది.
* ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నియమించే ముఖ్య నియామక కమిటీల్లో లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రతిపక్ష నాయకులు కూడా సభ్యులుగా ఉండటం వారి సలహాలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. అందువల్ల ప్రతిపక్ష పార్టీ హోదా గుర్తింపునకు ప్రాముఖ్యత ఏర్పడింది.
* 17వ లోక్‌సభలో ఏ పార్టీకి 1/10వ వంతు స్థానాలు రాకపోవడంతో ప్రతిపక్ష పార్టీ హోదా గుర్తింపు పొందలేకపోయాయి.

పార్లమెంటు అంటేనే లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్రపతి. శాసన నిర్మాణ ప్రక్రియలో వీరి పాత్ర కీలకం. ప్రభుత్వ బిల్లులు సభలో ఏ రోజైనా ప్రవేశపెట్టే వీలుంది. కొన్ని కమిషన్ల చైర్మన్ల నియామకంలో ప్రతిపక్ష నాయకులను సంప్రదించాల్సిన అవసరం ఉంటుంది. పార్లమెంటు, ప్రతిపక్ష నాయకులు, సంయుక్త సమావేశాలు, బిల్లులు తదితర వివరాలు సంక్షిప్తంగా...

గమనిక: ప్రస్తుతం లోక్‌సభ, రాజ్యసభ గుర్తింపు పొందిన అధికార పార్టీ నాయకులకు చాలా ప్రాముఖ్యత ఉంది. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, సెంట్రల్ ఇన్‌ఫర్మేషన్ కమిషన్, లోక్‌పాల్, జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్, సభ్యుల నియామకాల్లో ప్రతిపక్ష నాయకుల్నీ సంప్రదించాలి.

చీఫ్ విప్, గుర్తింపు పొందిన పార్టీ నాయకులు, బృంద నాయకులు- పార్లమెంటు చట్టం (1988)

* ఈ చట్టం ప్రకారం లోక్‌సభలో 10% సీట్లు సాధిస్తేనే ప్రతిపక్ష పార్టీ హోదా వస్తుంది. అంతకంటే తక్కువ సీట్లు సాధించినప్పుడు ఆ పార్టీని ప్రతిపక్ష పార్టీ బృందంగా పరిగణిస్తారు.
* పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుల జీతభత్యాల చట్టం (1977) ప్రకారం సభాధ్యక్షులు ఆ సభలోని అతిపెద్ద పార్టీ నేతను ప్రతిపక్ష నేతగా గుర్తిస్తారు.

శాసన నిర్మాణ ప్రక్రియ-బిల్లులు-రకాలు

* బిల్లు అంటే చట్టం చేయడానికి ఉద్దేశించిన ప్రతిపాదన లేదా ముసాయిదా.
* చట్టం మొదటి దశే బిల్లు. శాసన నిర్మాణం పార్లమెంటు అత్యంత ముఖ్యమైన అధికారం, విధి.
* శాసన నిర్మాణ ప్రక్రియను బ్రిటిష్ రాజ్యాంగం నుంచి గ్రహించారు. ఒక బిల్లు చట్టంగా మారాలంటే ఉభయసభల్లో అనేక దశల్లో వెళ్లాల్సి ఉంటుంది.
* బిల్లుల రకాలను వాటిని రూపొందించే ప్రక్రియను కింది విధంగా వివరించడం జరిగింది.
* బిల్లును ప్రవేశపెట్టేవారిని బట్టి రెండు రకాలుగా వర్గీకరిస్తారు. అవి..
  1. ప్రభుత్వ బిల్లు
  2. ప్రైవేటు మెంబర్ బిల్లు
* మంత్రి బిల్లు ప్రవేశపెడితే దాన్ని ప్రభుత్వ బిల్లు అంటారు. ప్రభుత్వ బిల్లును ఏ రోజైనా ప్రవేశపెట్టవచ్చు.
* మంత్రి కాని ఏ సభ్యుడైనా ప్రతిపక్ష సభ్యులతో సహా బిల్లును ప్రతిపాదిస్తే దాన్ని ప్రైవేటు మెంబర్ బిల్లు అంటారు.

ప్రత్యేక సమాచారం

* 17వ లోక్‌సభ వరకు పార్లమెంటులో 15 ప్రైవేటు మెంబర్ల బిల్లులు ఆమోదించబడ్డాయి. 1956లో ఆరు ప్రైవేటు బిల్లులు ఆమోదించారు. 17వ లోక్‌సభలో 28 ప్రైవేటు మెంబర్ బిల్లులను ప్రవేశపెట్టారు.
* బిల్లులోని అంశాలు, ప్రక్రియల ఆధారంగా బిల్లును కింది రకాలుగా వర్గీకరిస్తారు.
* రాజ్యాంగంలో ప్రకరణ 107 నుంచి 122 వరకు శాసన నిర్మాణంలో అనుసరించాల్సిన ప్రక్రియను పొందుపరిచారు. బిల్లులను కింది విధంగా వర్గీకరించవచ్చు.
  1. సాధారణ బిల్లు (ప్రకరణ 107)
  2. ఆర్థిక బిల్లు (ప్రకరణ 117)
  3. ద్రవ్య బిల్లు (ప్రకరణ 110)
  4. రాజ్యాంగ సవరణ బిల్లు (ప్రకరణ 368)

సాధారణ బిల్లు-ప్రక్రియ

* సాధారణ బిల్లులను వాటిలోని అంశాలను బట్టి కూడా వర్గీకరించవచ్చు.
  ఎ. కొత్త అంశాలకు, కొత్త చట్టాలకు సంబంధించినవి
  బి. ప్రస్తుతం ఉన్న అంశాలను, చట్టాలను సవరించడానికి ఉద్దేశించినవి
  సి. ప్రస్తుతం ఉన్న చట్టాలు గడువు ముగుస్తున్నప్పుడు పొడిగించడానికి సంబంధించినవి
  డి. ప్రస్తుతం ఉన్న చట్టాలను రద్దు చేయడానికి ఉద్దేశించినవి
  ఇ. ఆర్డినెన్స్ స్థానంలో చట్టాలను చేయడానికి ఉద్దేశించినవి
* సాధారణ బిల్లుకు ప్రత్యేక నిర్వచనం లేదు. ప్రకరణ 107 ప్రకారం ఆర్థిక బిల్లు, ద్రవ్య బిల్లు కానివి సాధారణ బిల్లుగా పరిగణించాలి.
* సాధారణ బిల్లును ఉభయ సభల్లో దేనిలోనైనా ప్రవేశపెట్టొచ్చు.
* సాధారణ బిల్లును ప్రవేశపెట్టదలచుకున్న సభ్యుడు ప్రైవేటు సభ్యుడైతే ఒక నెల ముందు నోటీసుతో తన సంకల్పాన్ని లిఖితపూర్వకంగా ఆయా సభాధ్యక్షులకు తెలపాలి.
* అదే గవర్నమెంటు బిల్లు అయితే ఏడు రోజుల ముందస్తు నోటీసు ఇవ్వాల్సి ఉంటుంది.
* సభ్యుడి నుంచి విజ్ఞాపన అందగానే సభాపతి ఒక తేదీని నిర్ణయిస్తాడు. ఏ సభ్యుడైనా బిల్లు ప్రవేశాన్ని వ్యతిరేకిస్తే, ఆ సభ్యుడి అభిప్రాయాలను వివరించడానికి అనుమతిస్తారు.

గమనిక: ఆర్థిక, అనుమతి ఉపక్రమణ బిల్లులను ప్రవేశ దశలో వ్యతిరేకించొద్దు. సాధారణ బిల్లులో కింది దశలుంటాయి.

1. ప్రవేశ దశ (మొదటి పఠనం)
2. పరిశీలన దశ (రెండో పఠనం)
3. ఆమోద పరిశీలన దశ (మూడో పఠనం)
4. రెండో సభలోకి బిల్లు పంపడం
5. రాష్ట్రపతి ఆమోదం

ప్రవేశ దశ (లేదా) మొదటి పఠనం

* ఒక బిల్లును సభలో ప్రవేశపెడుతున్న సభ్యుడు, ఆ బిల్లు పేరును, ఆవశ్యకతను, ప్రాధాన్యతను వివరిస్తాడు. ఈ దశలో బిల్లుపైన ఎలాంటి చర్చ జరగదు.

రెండో దశ (లేదా) రెండో పఠనం

* బిల్లు మొదటి దశ పూర్తయ్యాక, ముద్రించిన బిల్లుల ప్రతులను సభ్యులకు అందజేస్తారు. బిల్లుపైన ఈ దశలో సమగ్రమైన, విస్తృతమైన చర్చ జరుగుతుంది. దీన్ని పరిశీలన దశ అంటారు.
* ఈ దశలో కింది ప్రత్యామ్నాయాల్లో ఏదో ఒక దాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది.
* బిల్లును చర్చించి వెంటనే ఆమోదించమని అడగవచ్చు.
* బిల్లును ఎంపిక కమిటీకి లేదా రెండో సభ అంగీకారంతో సంయుక్త ఎంపిక కమిటీకి నివేదించవచ్చు.
* బిల్లుపై ప్రజాభిప్రాయ సేకరణ జరపమని అడగవచ్చు. అంటే బిల్లుకు విస్తృత ప్రచారాన్ని కల్పించమని కోరడం.

కమిటీ దశ-వివరణ

* అత్యంత ప్రాముఖ్యత లేదా వివాదాస్పద, రాజ్యాంగపరమైన వ్యాఖ్య అవసరమున్న బిల్లులను ఎంపిక కమిటీ అభిప్రాయానికి పంపుతారు. ఎంపిక కమిటీ సభ్యులను ఆయా సభాధ్యక్షులు నియమిస్తారు.
* సాధారణంగా వీరి సంఖ్య 20 నుంచి 30 వరకు ఉంటుంది.
* ఉభయ సభల సభ్యులతో కలిపి ఏర్పాటు చేస్తే జాయింట్ సెలెక్ట్ కమిటీ అంటారు. ఈ కమిటీ సూచించిన సవరణను, ప్రతిపాదనలను సభ ఆమోదించవచ్చు లేదా తిరస్కరించవచ్చు.

మూడో దశ (లేదా) మూడో పఠనం

* మూడో దశ కేవలం ఆమోద దశ మాత్రమే. ఈ దశలో బిల్లుపైన పరిమితంగా చర్చించడానికి సభ్యులకు అనుమతి లభిస్తుంది.
* బిల్లులను అంగీకరించడానికి, నిరాకరించడానికి మాత్రమే చర్చ పరిమితమవుతుంది.
* హాజరై ఓటు వేసిన సభ్యుల్లో మెజారిటీ సభ్యులు అంగీకరిస్తే ఆ బిల్లును సభ ఆమోదించినట్లు సభాపతి ప్రకటిస్తారు. దీంతో ప్రవేశపెట్టిన సభలో బిల్లు ప్రక్రియ పూర్తి అవుతుంది.

రెండో సభలోకి బిల్లు ...

* బిల్లు శాసనంగా మారడానికి ఉభయ సభలు ఆమోదించాల్సి ఉంటుంది. ప్రవేశపెట్టిన సభలో బిల్లు ఆమోదించబడిన తరువాత రెండో సభ ఆమోదానికి పంపుతారు.
* ఈ సభలో కూడా బిల్లు మూడు దశల్లో వెళ్లాల్సి ఉంటుంది. రెండో సభకు పంపిన బిల్లు కింది విధంగా పరిగణించవచ్చు.
* ఈ సభ బిల్లును పూర్తిగా తిరస్కరించవచ్చు.
* బిల్లులో కొన్ని సవరణలు ప్రతిపాదించి, ప్రవేశపెట్టిన సభ పునఃపరిశీలనకు పంపవచ్చు. ఒకవేళ రెండో సభ చేసిన సవరణను మొదటి సభ అంగీకరించినట్లయితే ఆ బిల్లు సవరణను అనుకూలంగా రెండు సభలు ఆమోదించినట్లుగా పరిగణిస్తారు. ఒక వేళ రెండో సభ సూచించిన సవరణను మొదటి సభ వ్యతిరేకిస్తే ఆ బిల్లు విషయంలో ఉభయ సభల మధ్య ప్రతిష్టంభన ఏర్పడుతుంది.
* రెండో సభకు పంపిన బిల్లులపై ఆ సభ ఎలాంటి చర్య తీసుకోకుండా అలాగే ఉండవచ్చు. రెండో సభ ఏ అభిప్రాయాన్ని వ్యక్తీకరించకుండా బిల్లును వాయిదా వేయడం లేదా ఆ సభ ఆ బిల్లును ఆరు మాసాలకు మించి అట్టే పెడితే ఈ సందర్భంలో కూడా ఉభయ సభల మధ్య ప్రతిష్టంభన ఏర్పడుతుంది.

ఆమోద దశ

* ఉభయ సభలు వేర్వేరుగా గాని, సంయుక్తంగా గాని ఆమోదించిన తర్వాత ఆ బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపుతారు.
* రాష్ట్రపతి ఆమోదిస్తే బిల్లు చట్టంగా మారుతుంది.
* ప్రభుత్వం నిర్ణయించిన తేదీ నుంచి అమల్లోకి వస్తుంది.
* రాష్ట్రపతి బిల్లును ఆమోదించవచ్చు లేదా తిరస్కరించవచ్చు లేదా పార్లమెంటు పునఃపరిశీలనకు పంపవచ్చు.
* పార్లమెంటు పునఃపరిశీలన తర్వాత పంపిన బిల్లును (రాష్ట్రపతి సూచించిన సవరణను అంగీకరించినా లేదా అంగీకరించకపోయినా) రాష్ట్రపతి తప్పక ఆమోదించాల్సి ఉంటుంది. తిరస్కరించలేడు.

ఉభయ సభల సంయుక్త సమావేశం -ప్రకరణ 108(1)

* ఉభయ సభల మధ్య పైన పేర్కొన్న సందర్భాల్లో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించడానికి ప్రకరణ 108 ప్రకారం రాష్ట్రపతి ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు.
* ఈ సంయుక్త సమావేశానికి లోక్‌సభ స్పీకర్ అధ్యక్షత వహిస్తారు. స్పీకర్ లేని సమయంలో డిప్యూటీ స్పీకర్, ఇతడు లేని సమయంలో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ ఆ సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

గమనిక: సంయుక్త సమావేశంలో బిల్లులను మొత్తం సభ్యుల్లో హాజరై ఓటు వేసిన వారిలో మెజారిటీ సభ్యులు ఆమోదించాలి.

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

గ్రూప్స్, గ్రూప్-డి ప్రత్యేకం
పాలిటీ

విద్య, ఉద్యోగ సమాచారం

బీఈసీఐఎల్‌లో...

బ్రాడ్ కాస్ట్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బీఈసీఐఎల్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 407
- **పోస్టులు:** అసిస్టెంట్ ఇంజినీర్, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్, కోడింగ్ క్లర్క్, స్టోర్ కీపర్, స్టోర్ ఆఫీసర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 24
- **వెబ్‌సైట్:** https://www.becil.com

ఐఐటీలో...

హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 5
- **పోస్టులు:** ప్రోగ్రామ్ మేనేజర్, సైంటిఫిక్ ఆఫీసర్ (సైబర్ సెక్యూరిటీ), సైంటిఫిక్ ఆఫీసర్ (ఎంఎల్ అండ్ హెచ్‌పీసీ), ప్రీడాక్స్, ఇంటర్న్స్
- **దరఖాస్తు:** గూగుల్ ఫామ్ ద్వారా
- **చివరితేదీ:** ఫిబ్రవరి 20
- **వెబ్‌సైట్:** https://www.iith.ac.in/careers

టీహెచ్‌డీసీలో...

తెహ్రీ హైడ్రో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ (టీహెచ్‌డీసీ)లో ఖాళీగా ఉన్న ఇంజినీర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 129
- **పోస్టులు:** ఇంజినీర్
- **విభాగాలు:** సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, జియో టెక్నికల్, మైనింగ్, హెచ్‌ఆర్, ఫైనాన్స్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 14
- **వెబ్‌సైట్:** https://thdc.co.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: కరెంట్ అఫైర్స్, జనరల్ సైన్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

మకరవిళక్కు పండుగను ఏ రాష్ట్రంలో జరుపుకొంటారు?

1. 2025, జనవరిలో ఏ దేశం అధికారికంగా బ్రిక్స్‌లో పూర్తి సభ్యదేశంగా చేరింది?
   1) సింగపూర్ 2) మారిషస్
   3) ఇండోనేషియా 4) మలేషియా
2. దేశ అభివృద్ధిలో విదేశీ భారతీయ సమాజం చేసిన సహకారాన్ని గుర్తు చేసుకునేందుకు ఏ సంవత్సరం నుంచి జనవరి 9న ప్రవాసీ భారతీయ దివస్ జరుపుకొంటున్నారు?
   1) 2005 2) 2003
   3) 2001 4) 2007
3. ప్రపంచంలో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్ పరంగా భారత్ ఎన్నో స్థానంలో ఉంది?
   1) 1 2) 2 3) 3 4) 4
4. ముఖ్యమంత్రి మైయా సమ్మాన్ యోజనను ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?
   1) ఒడిశా 2) జార్ఖండ్
   3) బీహార్ 4) గుజరాత్
5. 74వ సీనియర్ జాతీయ బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌నకు ఆతిథ్యం ఇవ్వనున్న రాష్ట్రం?
   1) గుజరాత్ 2) ఉత్తరాఖండ్
   3) మధ్యప్రదేశ్ 4) తెలంగాణ
6. సిక్కిం రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) ఇమ్రాన్ ఖాన్
   2) నసీరుద్దీన్ షా
   3) అక్షయ్‌కుమార్
   4) ఏఆర్ రెహమాన్
7. భారతదేశంలో పారాసెటమాల్‌ను ఉత్పత్తి చేయడానికి స్వదేశీ సాంకేతికతను అభివృద్ధి చేసిన సంస్థ ఏది?
   1) సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్
   2) ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్
   3) కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్
   4) ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్
8. సశక్త్ బేటీ, ఈ-దృష్టి చొరవను ప్రారంభించిన మంత్రిత్వ శాఖ?
   1) హోంశాఖ 2) విద్యా శాఖ
   3) గృహ, పట్టణ మంత్రిత్వ శాఖ
   4) రక్షణ శాఖ
9. భారత ప్రధానమంత్రి ఇటీవల ఏ నగరంలో సెంట్రల్ ఆయుర్వేద పరిశోధనా సంస్థకు శంకుస్థాపన చేశారు?
   1) హైదరాబాద్ 2) జైపూర్
   3) ఢిల్లీ 4) భోపాల్
10. ప్రత్యేక కేటగిరీ వీసాలు ఈ-స్టూడెంట్ వీసా, ఈ-స్టూడెంట్ ఎక్స్ వీసాలను ఏ మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టింది?
    1) హోం శాఖ 2) విద్యా శాఖ
    3) గృహ, పట్టణ మంత్రిత్వ శాఖ
    4) రక్షణ శాఖ
11. పీఎం యశస్వీ పథకాన్ని అమలు చేయడానికి ఏ మంత్రిత్వ శాఖ బాధ్యత వహిస్తుంది?
    1) హోం శాఖ 2) విద్యా శాఖ
    3) గృహ, పట్టణ మంత్రిత్వ శాఖ
    4) సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ
12. యునైటెడ్ స్టేట్స్‌లో అత్యున్నత పౌర పురస్కారం 'ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్' లభించింది?
    1) లియోనల్ మెస్సీ
    2) క్రిస్టియానో రొనాల్డో
    3) కైలిన్ ఎంబపే
    4) లుకా మోడ్రిక్
13. న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లో గాంధీ దర్శన్ ఆర్ట్ గ్యాలరీని ఎవరు ప్రారంభించారు?
    1) మోదీ 2) అమిత్‌షా
    3) ఓంబిర్లా 4) ద్రౌపది ముర్ము
14. ఎన్‌డీడీబీ మిర్దా లిమిటెడ్‌లో సుజుకి మోటార్ కార్పొరేషన్ ఎంత శాతం వాటాను కొనుగోలు చేయాలని నిర్ణయించింది?
    1) 20 శాతం 2) 30 శాతం
    3) 26 శాతం 4) 15 శాతం
15. లిషీ ధావన్ రిటైర్మెంట్ ప్రకటించాడు. అతను ఏ క్రీడకు సంబంధించినవాడు?
    1) ఫుట్‌బాల్ 2) క్రికెట్
    3) హాకీ 4) చెస్

జవాబులు				
1. 3	2. 2	3. 3	4. 2	5. 1
6. 4	7. 3	8. 2	9. 3	10. 1
11. 4	12. 1	13. 3	14. 3	15. 2

1. గణతంత్ర దినోత్సవ కవాతుకు జనవరి 26న ముఖ్య అతిథిగా ఎవరు హాజరయ్యారు?
   1) జోకో విడోడో
   2) ప్రబోవో సుబియాంటో
   3) లీ సెయిన్‌లూంగ్
   4) రోడ్రిగో డ్యుటిరెట్
2. నేషనల్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్‌లో ఎంపికైన మొదటి భారత సంతతి బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు ఎవరు?
   1) సత్నాం సింగ్ 2) బల్‌బీర్ చౌహాన్
   3) బల్‌బీర్ సింగ్ 4) రమేశ్ రాథోడ్
3. ఐఐటీ రూర్కీ నివేదిక ప్రకారం ఉత్తరాఖండ్‌లో కొండచరియలు విరిగిపడటం వల్ల సంభవించే సహజ ఆనకట్టలకు అత్యంత హాని కలిగించే నది ఏది?
   1) అలకనంద 2) కోసి
   3) మందాకిని 4) దౌళీగంగా
4. నెట్ జీరో బ్యాంకింగ్ అలయన్స్‌ను ఏ సంస్థ నిర్వహిస్తుంది?
   1) యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్
   2) యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్
   3) వరల్డ్ బ్యాంక్
   4) ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్
5. స్పెషాలిటీ స్టీల్ కోసం ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకాన్ని ఏ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది?
   1) వాణిజ్య, పరిశ్రమల శాఖ
   2) ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ
   3) విద్యుత్ శాఖ 4) ఆర్థిక శాఖ
6. మకరవిళక్కు పండుగను ఏ రాష్ట్రంలో జరుపుకొంటారు?
   1) తమిళనాడు 2) కర్ణాటక
   3) ఒడిశా 4) కేరళ
7. ఇటీవల వార్తల్లో నిలిచిన 'బొగ్గు రద్దు' కేసు ఏ దేశానికి సంబంధించింది?
   1) దక్షిణాఫ్రికా 2) రష్యా
   3) ఇండోనేషియా 4) మలేషియా
8. ఇండియన్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ లిమిటెడ్ వరుసగా ఎన్ని సంవత్సరాలు 'ఎక్సలెంట్' రేటింగ్‌ను అందుకుంది?
   1) 2 2) 3 3) 4 4) 5
9. మొదటి ముందస్తు అంచనాల ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశ జీడీపీ వృద్ధి రేటు ఎంత?
   1) 7.0 శాతం 2) 6.4 శాతం
   3) 6.6 శాతం 4) 5.8 శాతం
10. ఎస్‌బీఐ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్, గ్రూప్ చీఫ్ రిస్క్ ఆఫీసర్‌గా ఎవరు నియమితులయ్యారు?
    1) శివ ఓం దీక్షిత్
    2) దినేశ్ ఖారా
    3) అరుంధతీ భట్టాచార్య
    4) బల్దేవ్ ప్రకాశ్
11. విదేశీ బాండ్ల జారీ ద్వారా ఎగ్జిమ్ బ్యాంక్ విజయవంతంగా బిలియన్ డాలర్లను సేకరించింది. ఎక్సిమ్ బ్యాంక్ సేకరించిన నిధుల ఉద్దేశం ఏమిటి?
    1) To repay previous debt
    2) To support the bank's ongoing and new initiatives world wide
    3) To invest in the Indian stock market
    4) To fund infrastructure projects exclusively in India
12. బ్యాంక్ ఆఫ్ బరోడా అప్‌గ్రేడ్ చేసిన ఎంప్లాయి అసిస్టెన్స్ ప్రోగ్రామ్ కోసం ఏ సంస్థతో భాగస్వామ్యం కుదుర్చుకుంది?
    1) Apollo Hospitals
    2) Tru worth wellness
    3) Fortis health care
    4) LIC of India
13. నూతన రెవెన్యూ కార్యదర్శిగా ఎవరు నియమితులయ్యారు?
    1) అరుణిష్ చావ్లా
    2) తుహిన్ కాంత పాండే
    3) రాజేశ్ కుమార్
    4) పరుల్ త్యాగి
14. ప్రపంచ హిందీ భాషా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఎప్పుడు జరుపుకొంటారు?
    1) జనవరి 10 2) జనవరి 12
    3) జనవరి 15 4) జనవరి 11
15. క్లాసిక్ భాష హోదా పొందిన భాష ఏది?
    1) మరాఠీ 2) తెలుగు
    3) మలయాళం 4) తమిళ్

జవాబులు				
1. 2	2.1	3. 1	4.2	5.2
6.4	7.1	8. 3	9.2	10.2
11.2	12.2	13.2	14.1	15.1

1. 2025 మహాకుంభ్ కోసం దట్టమైన అడవులను సృష్టించడానికి ప్రయాగ్‌రాజ్‌లో ఏ సాంకేతికతను ఉపయోగిస్తున్నారు?
   1) మియావాకీ టెక్నిక్
   2) హైడ్రోఫోనిక్స్
   3) పెర్మాకల్చర్
   4) ఆగ్రో ఫారెస్ట్రీ
2. కల్పెని ద్వీపం ఏ రాష్ట్రం/కేంద్ర పాలిత ప్రాంతంలో ఉంది?
   1) లక్షద్వీప్
   2) అండమాన్ నికోబార్
   3) తమిళనాడు
   4) పాండిచ్చేరి
3. సింధులోయ లిపిని అర్థం చేసుకునేవారికి ఏ రాష్ట్రం 1 మిలియన్ డాలర్ల బహుమతిని ప్రకటించింది?
   1) కర్ణాటక 2) హర్యానా
   3) తమిళనాడు 4) తెలంగాణ
4. మహా కుంభమేళాకు ప్రయాణించే ప్రజలకు బీమా రక్షణను అందించడానికి ఫోన్‌పే ఏ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది?
   1) బజాజ్ అలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్
   2) హెచ్‌డీఎఫ్‌సీ ఇర్గో జనరల్ ఇన్సూరెన్స్
   3) ఐసీఐసీఐ లాంబర్డ్ జనరల్ ఇన్సూరెన్స్
   4) ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్
5. దేశ మొదటి వాణిజ్య యుటిలిటీ స్కేల్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఎక్కడ ఉంది?
   1) కిలోక్రి (దక్షిణ ఢిల్లీ)
   2) అమర్‌సర్ (జైపూర్)
   3) ప్రయాగ్‌రాజ్ (ఉత్తరప్రదేశ్)
   4) పోఖ్రాన్ (జైసల్మీర్)
6. ఇనుము లోపాన్ని అంచనా వేయడానికి అనీమియా ఫోన్ టెక్నాలజీని అభివృద్ధి చేసిన సంస్థ?
   1) లాఫ్‌బరో యూనివర్సిటీ, ఇంగ్లండ్
   2) కార్నెల్ యూనివర్సిటీ, అమెరికా
   3) బనారస్ హిందూ యూనివర్సిటీ, ఇండియా
   4) బ్యూక్ యూనివర్సిటీ, అమెరికా
7. లెబనాన్ నూతన అధ్యక్షుడిగా ఎవరు నియమితులయ్యారు?
   1) జోసెఫ్ ఔన్ 2) మిచెల్ ఔన్
   3) సాద్ హరిణి 4) సమిర్ జీగేయ
8. 2025, జనవరిలో భారత్, మలేషియా ఏ రంగాల్లో సహకారాన్ని మరింత పెంచుకోవడానికి అంగీకరించాయి?
   1) Counter-terrorism and deradicalization
   2) Space exploration
   3) Renewable energy
   4) Agricultural research
9. 2024లో బ్రిటిష్ జూనియర్ ఓపెన్‌లో అండర్-17 బాలికల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్న భారత క్రీడాకారిణి?
   1) దీపికా పల్లికల్ 2) జ్యోష్న చినప్ప
   3) అనహత్ సింగ్
   4) సునయన కురువిల్ల
10. 2025 ఆర్థిక సంవత్సరానికి ఎస్‌బీఐ సవరించిన జీడీపీ వృద్ధి అంచనా?
    1) 6.5 శాతం 2) 6.3 శాతం
    3) 6.1 శాతం 4) 6.4 శాతం

జవాబులు				